నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
29 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## ఘనంగా మేయర్ జన్మదినోత్సవ వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నగరం మొత్తం ఆయన అభిమానులు ఫ్లెక్సీలతో నింపివేశారు .మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, యం.యల్.సి లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ హేనీ క్రిస్టీనా నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని మేయర్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో గుంటూరు నగరం ఎంతో అభివృద్ధి చెందాలని, గుంటూరు నగరాభివ్రుద్దికి తమ వంతు కృషి చేస్తామన్నారు. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మేయర్ భవిష్యత్తులో ఎన్నో పదవులను అధిరోహించి నగరాభివ్రుద్దికి తద్వారా జిల్లా అభివృద్దికి కృషి మిగతా 3వ పేజీలో

### స్ఫూర్తిగల మహానుభావులు

## జ్యోతిబా పూలే



- కొనియాడిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి
- ఘనంగా పూలే 113 వ వర్ధంతి వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్ఫూర్తిగా వున్న అతి కొద్ది మంది మహానుభావుల్లో మహాత్మా జ్యోతి బా ఫూలే అగ్రగణ్యుడని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొనారు. మంగళవారం ఉదయం మహాత్మా జ్యోతి బా ఫూలే 113 వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నగరపాలక సంస్థ అతిధి గృహం వద్ద వున్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి , కృష్ణ బలిజ , పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని , ఏ.పి టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మీడియా వారితో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన మహాత్మా జ్యోతి బా ఫూలే చిన్న తనంలోనే తల్లి మరణించడంతో అనేక సమస్యలు ఎదుర్కొని గొప్ప వ్యక్తిగా నిలబడ్డారన్నారు. అప్పటి సామాజిక రుగ్మతలపై అలుపెరగని పోరాటాన్ని ప్రదర్శించారన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితుల నేపధ్యంలో సాంఘీక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి మహాత్మా జ్యోతి బా ఫూలే అన్నారు. భారత దేశ చరిత్రలోనే సామాజిక సంస్కరణలకు మహాత్మా జ్యోతి బా ఫూలే ఆద్యుడు అన్నారు. సమాజంలో కుల వ్యవస్థలో కొంత మార్పు వచ్చినప్పటికి ఆయన ఆశయాలు ఇప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. చిన్న చిన్న సమస్యలకే కంగారు పడే నేటి యువతకు ఆయన పోరాట స్ఫూర్తి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. డా.బీమ్ రామ్ అంబేడ్కర్ జ్యోతి బా ఫూలే గారు తన గురువని చెప్పేవారన్నారు. ఆయన నుండి తాను ఎంతో నేర్చుకున్నట్లు తెలిపారన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని భావించి సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా మహిళలు విద్యాభ్యాస్యం చేసే విధంగా ఎంతో కృషి చేశారన్నారు. జ్యోతి బా ఫూలే ఆశయాలు భావితరాలు స్ఫూర్తిగా తీసుకునే అవసరం ఎంతైనా వుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూధన రావు, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి చిరుతనగండ్ల వాసు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.



### రూ.56 కోట్లతో కొండమోడు

## విద్యుత్ స్టేషన్ అభివృద్ధి

- ఆధునికరించిన విద్యుత్ స్టేషన్‌ను వర్చువల్ ప్రారంభించిన సీఎం
- కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే కాసు

**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అభివృద్ధి చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇతర రాష్ట్రస్థాయి విద్యుత్ శాఖ కమిషనర్ల మధ్య ఆయన వర్చువల్ గా ప్రారంభించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌ల ప్రారంభోత్సవంలో భాగంగా మిగతా 3వ పేజీలో

**పులి కడుపున పుట్టిన గుంట నక్క**
**మందిని పీక్కుతిని బలిసి**
**అదే పులి చావుకు కారణం అయి,**
**చివరకు శత్రువుతో చేరి**
**వారి ఎంగిలి మెతుకులకు ఆశపడి**
**స్వజాతి నాశనానికి**
**ప్రయత్నిస్తుంది.**

**సత్తెనపల్లి నియోజకవర్గం**

**తస్మాత్ జాగ్రత్త**

## అనన్య హాస్పటల్ పై దాడిని ఖండిస్తూ ర్యాలీ..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:సత్తెనపల్లి పట్టణంలో అనన్య హాస్పటల్ పై జరిగిన దాడిని ఖండిస్తూ... మంగళవారం ఐఎంఏ వారు నిర్వహించిన ర్యాలీకి ల్యాబ్ అసోసియేషన్ వారు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సంఘీభావ ర్యాలీ పట్టణ ప్రధాన రహదారుల మీదుగా కొనసాగింది. సత్తనపల్లి పట్టణ ల్యాబ్ అసోసియేషన్ ఈ ర్యాలీలో ఫ్లకార్డు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వైద్యులపై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ర్యాలీలో ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు, ఐఎంఏ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "మహా పడిపూజ" కార్యక్రమం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక పౌర్ణమి సందర్భంగా.....శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు బాలాజీ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు పొత్తూరి వెంకట రమ సుబ్బారావు, గురు స్వామి రెంటపాళ్ళ రామారావు గారిచే "మహా పడిపూజ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర రెడ్డి, అయ్యప్ప స్వాములు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యన్,టి,ఆర్,భవన్ వద్ద "కోడెల" అధ్వర్యంలో అన్న క్యాంటీన్




సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ కొనసాగిస్తున్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ రోజు సత్తెనపల్లి పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ భవన్ వద్ద సత్తెనపల్లి పట్టణంలో నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు పార్టీ తెలుగు యువత కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నిరుపేదలు, రైతుకూలీలు, వృద్ధులకు, అన్నదానం ఏర్పాటు చేశారు.తండ్రిలానే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు "జ్యోతిబా పూలే"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ లో బీసీ సంఘ నాయకుడు కంటూ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 133 వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ... అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 స%శీ% లో పూణేలో ప్రారంభించాడన్నారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించిన మహెూన్నత వ్యక్తి పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, గుంజి విజయకుమార్, పులహరి బానోజీ, విప్పర్ల కొండలు, పిక్కలి రత్తయ్య, మల్ల వెంకటేశ్వర్లు, గొట్టం వెంకటేష్, ఒంటిపులి అరుణ్, పిక్కిలి శివ, చావల



వెంకటేశ్వర్లు, షేక్ చిన్న షరీఫ్, చామర్తి చిన్న, షేక్ సైదా టైలర్, అనంత ప్రహ్లాద, గొల్లపల్లి శ్రీనివాసరావు, ఏలూరి శివాచారి, చింతపల్లి లాజర్, పల్లపు అంకమ్మరావు, మందలపు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

### జై భీమ్ రావు భారత్ పార్టీ(జీబీపీ) ఆధ్వర్యంలో..

సమాజంలో దాగివున్న మూఢ నమ్మకాలు, అసమానతలను పారద్రోలిన ఆధునిక భారత వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జై భీమ్ రావు భారత్ పార్టీ(జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం సత్తెనపల్లి తాలూకా సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కులం గోడలను ఛిద్రం చేసి బడుగు, బలహీన, బహుజన వర్గాల



అభ్యున్నతి, సమానత్వ సాధనకై తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. అనంతరం పూలే విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, లిఖిత, వర్ల వెంకటేశ్వర్లు, నందిగం గురవయ్య, చిట్టిబాబు, నంబూరి ఏడుకొండలు, కొరబండి రాబర్ట్, మాలపాటి దేవరాజ్, జడ కమల్ కుమార్, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ లోతేటి శివశంకర్

నరసరావుపేట కలెక్టరేట్ (మేజర్ న్యూస్) సంఘసంస్కర్త ,సామాజిక తత్వవేత్త, మహాత్మ జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో మంగళవారం కలెక్టర్ లోతెటి శివశంకర్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ నాటి సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కొరకు ఎన్నో సేవలను అందించారని అన్నారు, పేద పిల్లల, మహిళల చదువు కోసం సమాజంలోని అసమాన తలను, రుగ్మతలను రూపుమాపి ప్రజలను మేల్కొల్పిన గొప్ప వ్యక్తి అని



కొనియాడారు, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వినాయకం ,కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే: ఎమ్మెల్యే శంకర్రావు

పెదకూరపాడు మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అణగారిన అంటరాని వర్గాల అభ్యున్నతకై అహర్నిశలు కృషి చేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర్రావు పేర్కొన్నారు.మహాత్మ జ్యోతి రావ్ పూలే 133వ వర్ధంతి సందర్భంగా గుంటూరులో ఎమ్మెల్యే నంబూరు శంకర రావు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపి,బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ,మెరుగైన సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహెూన్నతుడు.



జ్యోతిరావ్ పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా సత్తెనపల్లి మండలం రామకృష్ణ పురం అంబేద్కర్ బాలికల గురుకుల జూనియర్ కలాశాలలో క్విజ్ పోటీలల్లోనిర్వహించారు. విజయం సాధించిన బాలికలకు డి బి ఆర్ సి సర్టిఫికెట్స్ ప్రిన్సిపాల్ శైలజ చేతులమీదుగా పంపిణి చేయటం జరిగిందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు జిల్లా రిజినల్ కోఆ ర్డినేటర్ మల్లెల చిన్నప్ప చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ శైలజ మాట్లాడుతూ... అంబేద్కర్ రాజ్యాంగంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, మనిషిని మనిషిగా గౌరవించా లంటే ప్రతి ఒక్కరూ చదువు కోవాలని, విద్య ద్వారా ఉపాధి సాధించిన



నాడు గౌరవం వస్తుందని, ఉచితంగా విద్యను అందించారని కొనియాడారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలె వర్ధంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, పద్మ, పద్మావతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. పెద కూరపాడు మండలం బలుసుపాడుకు చెందిన చింతా మేరికి రూ.60 వేలు, కాశిపాడుకు చెందిన దుంపల హనుమా యమ్మకు రూ.12 వేలు, అచ్చంపేటకు చెం దిన దాసరి మల్లి ఖార్జునరావుకు ర.35 వేలు, బెల్లంకొ ఒడ మండలం పాపాయపాలెంకు చెందిన మర్రి రమా దేవికి రూ.1.30 లక్షల చెక్కులు అందజేశారు. వీరితో పాటు అచ్చంపేట మండలం కస్తల గ్రామానికి చెందిన బండారు లక్ష్మీ అక్షయకు చెవిటి మిషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి లోన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ. 3.40 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ వైసిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తుర్లపాటి నగేష్ పుట్టినరోజు వేడుకలు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో మంగళవారం ఆ సంస్థ నాయకులు తుర్లపాటి వెంకట నగేష్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి ఆనందోత్సహాలతో ఒకరికొకరు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సిద్దు లక్ష్మణాచారి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నగేష్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చయాచారితో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 75 త్యాళ్లూరు హై స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రోసూరు జైభారత్ హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో వివిధ రకాల విభాగాల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో న్యూఢిల్లీ జరిగే యోగా పోటీలకు అర్హత సాధించినట్లు వ్యయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ, యోగా ఉపాధ్యాయులు నాగబాబు మంగళం తెలియజేశారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన నేషనల్ స్పోర్ట్స్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ ఈ యోగా పోటీలను నిర్వహిస్తున్నారు. 75త్యాళ్ళూరు విద్యార్థులు అండర్ -12 బాలికల్లో టి.రమ్య, 6వ తరగతి,అండర్ -14 బాలికల్లో కె.వర్షిత,7వ తరగతి అండర్-14 బాలురలో జె.ప్రశాంత్,8వ తరగతి- వీరు న్యూఢిల్లీ త్వరలో జరిగే జాతీయ స్థాయిలో జరిగే యోగా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపునపాల్గొంటారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను,వారికి శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,పిసి



చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందించారు.

## పూలేకి నివాళులర్పించిన మన్నవ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే గారి 132వ వర్ధంతి సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ గుజ్జనగుండ్ల లోనీ టీడీపీ కార్యాలయంలో మంగళ వారం మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో దళిత బాలికల కోసం తొలిసారిగా హాస్టలను ప్రారంభించారు. వారి విద్యా బోధనకై స్త్రీలు ముందుకు రానందున తన భార్యకు చదువు నేర్పి ఉపాధ్యాయులుగా చేశారు. 1849లో సాంఘిక కార్యకలాపాల కారణంగా అగ్రవర్ణాల ఆగ్రహానికి గురై తండ్రిచే గృహ బహిష్కారానికి గురయ్యాడన్నారు. అంటరాని వారికోసం గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. పేద రైతుల కోసం రైతు కూలీల కొరకు న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించడమే కాక వారి శ్రేయస్సు కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే గారు అన్ని మన్నవ మోహన కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొంత నాగ గౌడ్ ఎం.సి.కె.రావు యాదవ్, మల్లె కిషోర్, తుమ్మెటి మురళి, నూలుపూరి శ్రీనివాసరావు, గుంటుపల్లి గురవయ్య, మన్నవ రఘు, షేక్ మస్తాన్‌వలి, షేక్ బాజీ మరియు బీసీనాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### నాగార్జున యూనివర్సిటీలో విద్యుత్ లైన్‌కు సీఎం శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో రూ.29.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 132/33 కె.వి.విద్యుత్ ఉప కేంద్రం, అనుసంధాన లైన్ పనులకు మంగళవారం సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో శంఖుస్థాపన చేశారు. మంగళవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో 16 సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన, 12 సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, రెండు సోలార్ ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేసిన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఏపి ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా మీడియా వారితో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి, పెదకాకాని మండల పరిధిలోని పరిశ్రమలకు, వ్యవసాయానికి, గృహాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందజేయుటకు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో 132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని మరియు దాని అనుసంధానంగా విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.29.70 కోట్ల అంచనా వ్యయంతో వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఈ రోజు శంఖు స్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మురళి కృష్ణ యాదవ్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు శ్రీనివాస బాబు, రవికాంత్, పెదకాకాని తహశీల్దార్ రత్నం, యంపిపి శ్రీనివాస రావు, జెడ్పీటీసీ జ్యోతి, నంబూరు యంపీటీసీ సుమతి, సర్పంచ్ జ్యోతి, ట్రాన్స్‌కో ఇంజనీర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 12 నుంచి 16 వరకు పల్నాటి వీరుల ఉత్సవాలు

**కారంపూడి రూరల్, మేజర్ న్యూస్:** డిసెంబర్ 12 నుంచి 16 వరకు కారంపూడి వీరుల ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు పల్నాటి వీరాచార్య పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవయ్య గారు తెలిపారు. డిసెంబర్ 12న రాచగావు, 13న రాయబారం, 14న మందపోరు, 15న కోడిపోరు,16న కల్లిపాడు పేర్లతో ఉత్సవాలు జరుగుతాయని పీఠాధిపతి వివరించారు.

## ఘనంగా గుంటూరు మేయర్ జన్మదినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. అంతేకాక మనోహర్ నాయుడు అతిపిన్న వయస్సులోనే నగర పాలక సంస్థకు కార్పొరేటర్ అయ్యారని, గుంటూరు సమస్యల పై ఆయనకు పూర్తి అవగాన ఉందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ డిప్యూటి మేయర్ షేక్ సజీల, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ డిప్యూటీ కమీషనర్లు, యస్.ఈ, ఈ.ఈ లు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వై.యస్.ఆర్.సి.పి యువజన నాయకులు కావటి విక్రం నాయుడు, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావు, జి.డి.సి.సి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజ నేయులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరకు ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## జేసీ రాజకుమారి ఆదేశం




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే ప్రక్రియ సజావుగా, సక్రమంగా కొనసాగేలా పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయశాఖ, సహకార మార్కెటింగ్ సొసైటీ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పటిష్ట ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్.శంకరన్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ధాన్యంను మద్దతు ధరకు కొనుగోలుపై సంబంధిత శాఖల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 55,454 హెక్టార్లలో వరిని రైతులు సాగు చేశారని, సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. ప్రభుత్వం ధాన్యం 75 కేజీల బస్తాకు కామన్ రకానికి రూ.1637.25, గ్రేడ్ ఏ కు 1652.25 మద్దతు ధర ప్రకటించిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు ప్రారంభమైనందున డిసెంబరు మొదటి వారం నుంచే ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నందున ఇప్పటికే అన్ని ముందస్తు ఏర్పాట్లను సిద్ధం చేయటం జరిగిందన్నారు. జిల్లాలో 163 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఖరీఫ్ లో వరి సాగు చేస్తున్నట్లు గుర్తించి వీటిని 65 క్లస్టర్లుకు మ్యాపింగ్ చేయటం జరిగిందన్నారు. ధాన్యంను కల్లం వద్ద నుంచే కొనుగోలు చేసి రైతుభరోసా కేంద్రం వద్ద రైతుకు ఎఫ్ పీ ఓ అందించి, ధాన్యంను మిల్లుకు తరలించటం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువుకు బహిరంగ మార్కెట్లలో రైతులు ధాన్యంను అమ్ముకోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించా లన్నారు. ఈ క్రాప్ లో నమోదైన వివరాల ప్రకారం రైతు పొలం వద్దే వ్యవసాయ సహయకులు ధాన్యం కొనుగోలు షెడ్యూల్ కూపన్ ను రైతుకు అందిస్తారని, దాని ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్ ధాన్యం శాంపిల్స్ సేకరించి, ఎఫ్ ఏ క్యూ పరీక్షలు నిర్వహించి యాప్ లో నమోదు చేయటం జరుగుతుందన్నారు. నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గన్నీ, లేబరు, ట్రాన్స్ పోర్టు వివరాలను యాప్ లో నమోదు చేసి పొలంలోని కల్లం వద్దనే ధాన్యం ప్యాకింగ్ చేసి జీపీఎస్ ఉన్న వాహనాల్లో లోడింగ్ చేసి సంబంధిత క్లస్టర్ కు మ్యాపింగ్ చేసిన వేవ్ బ్రిడ్జ్ వద్ద తూకం వేయించటం జరుగుతుందన్నారు. యాప్ లో ధాన్యం పూర్తి వివరాలను నమోదు చేసి రైతు బయోమెట్రిక్ ఆథంటికేషన్ తో ఎఫ్ పీ ఓ రైతుకు అందించటం జరుగుతుందన్నారు. జీపీఎస్ తో ఉన్న వాహనాలు సంబంధిత రైస్ మిల్లుకు చేరుకోగానే డిజిటల్ సిగ్నేచర్ కీ తో కస్టోడియం అధికారులుగా నియమించిన అధికారులు అకనాలెడ్జి చేయటం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రక్రియ సజావుగా కొనసాగటానికి విధులు నిర్వహించటానికి ప్రత్యేకంగా టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సహాయకులను నియమించటం జరిగిందన్నారు. ధాన్యం తరలించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ఏర్పాటు ఉండాలని, దీనికి సంబంధించి రవాణా శాఖ అధికారులు వాహన యజమానులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీలు, లేబరు, ట్రాన్స్ పోర్టుకు ప్రభుత్వం ధరలు నిర్దేశించిందని, వీటిని రైతు సమకూర్చుకుంటే ధాన్యం ధరతో పాటు వీటికి నిర్దేశించిన నగదు రైతు ఖాతకే జమ చేయటం జరుగుతుందని, దీనిని ప్రభుత్వమే సమకూర్చితే సంబంధిత ఏజెన్సీకి చెల్లించటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి రైతులకు వ్యవసాయ సహాయకులు అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరకు ధాన్యం సేకరణ ప్రక్రియలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి, డివిజన్, మండల స్థాయి అధికారులు మద్ధతు ధరకు ధాన్యం సేకరణ కార్యక్రమం పూర్తి అయ్యే వరకు నిరంతరం ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. స్రమావేశంలో డిప్యూటీ కలెక్టర్ స్వాతి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి పి శ్రీఖర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు జి లక్ష్మీ, జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్, జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజరు హరిగోపాల్, తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రూ.56 కోట్లతో కొండమోడు విద్యుత్ స్టేషన్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



కొండమోడు వద్దు గల 132 కెవి సబ్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్తు సంక్షోభం లేకుండా అందరికీ నాణ్యమైన విద్యుత్తును అందించటమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే ఆయా ప్రాంతాలలో 28 సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసి వాటి కెపాసిటీ పెంచటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విద్యుత్తు సబ్ స్టేషన్ శిలాఫలకాన్ని కలెక్టర్ శివశంకర్ తో పాటు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ కొండమోడు వద్ద ప్రారంభించిన ఈసబ్ స్టేషన్ బెల్లంకొండ, రాజుపాలెం, పిడుగురాళ్ల, మాచవరం మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తుం దన్నారు. నాణ్యమైన విద్యుత్తును అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని, అందులో భాగంగానే 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ 220, 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ గా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ డేలో విద్యుత్ సంబంధించిన అర్జీలే ఎక్కువగా ఉంటు న్నాయి అని ఇకపై ఈ ప్రాంతంలో లోవోల్టేజీ, విద్యుత్ ట్రిప్ అవడం వంటి సమస్యలు సమసి పోతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ నేడు మౌలిక వసతులలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదన్నారు. అలాగే నేటి ఆధునిక జీవితంలో విద్యుత్తు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. విద్యుత్తు లేకుండా ప్రస్తుతం ఏ కార్యక్రమం జరగలేని పరిస్థితి నెలకొందన్నారు. ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా విద్యుత్తు మూల కారణం అన్నారు. ముఖ్యంగా పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తును అందించటం వలన పరిశ్రమ అభివృద్ధి చెందడంతో పాటు, ఉపాధి కల్పన పెరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో కూడా విద్యుత్ ప్రాధాన్యత పెరిగిందన్నారు. వ్యవసాయంలో విద్యుత్ వినియోగం ప్రతి ఏటా పెరుగుతుందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయరంగానికి ఏడు గంటలు నాణ్యమైన విద్యుత్తును అందించారు అన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు అరకొరాగా విద్యుత్తు నందించాయన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన హయాంలో 9 గంటలు నిరంత రాయంగా వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారన్నారు. అలాగే విద్యుత్ ప్రతి ఇంటికి ఒక నిత్యవసరంగా మారిందని, విద్యుత్తు లేకపోతే జనజీవనం స్తంభించే పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి సమయంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. దీనిలో భాగంగా కొండ మొడు వద్దగల విద్యుత్ సబ్ స్టేషన్ ను 56 కోట్ల రూపాయలతో ఆధునికరించి నేడు ప్రారంభించుకుంటున్నా మన్నారు. 132 కెవి విద్యుత్ స్టేషను ప్రస్తుతం 220 బై 132 కెవి స్టేషన్ గా అభివృద్ధి చేశామన్నారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా నాలుగు మండలాలకు సంబంధించి విద్యుత్ సమస్యలు తీరుతాయన్నారు. అలాగే నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 7 విద్యుత్ సబ్ స్టేషన్ లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆధునికరించబడిన ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ నుఅందించడం జరుగుతుందన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలో విద్యుత్ సంబంధించిన సమస్యలను కూడా నివారించడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో రమాకాంత్ రెడ్డి, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము మొక్కంటి, సూపర్నెంట్ ఇంజనీర్, బి రంగారావు, డిఈఈ ఎల్ పాపారావు, ఏ ఈ అనూష , మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కేఎస్ చక్రవర్తి, ఎంపీడీవో జి కాశయ్య, ఇతర అధికారులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# శివయ్య భక్తుల కోసం ఆర్టీసీ స్పెషల్ టూర్ ప్యాకేజీ

రెంటచింతల, మేజర్‌న్యూస్: హిందువులు కార్తిక మాసాన్ని ఆధ్యాత్మిక మాసంగా భావించి శివ కేశవులను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ముఖ్యంగా ఈకార్తిక మాసంలో శివారాధనకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తారు. ఈ నెలరోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాలకు మాత్రమే గాక శివాలయాలకు కూడా భక్తులు విశేషంగా తరలుతారు. ముఖ్యంగా మన రాష్ట్రంలోని పంచారామాలు భక్తులతో సందడి నెలకొం టుంది. తెలుగువారు ఈ పంచారామ క్షేత్రాలను దర్శించి శివయ్యను పూజించటానికి అత్యంత ఆసక్తిని చూపిస్తారు. కార్తిక మాసంలో పంచారామ క్షేత్రాలను ఒకే రోజు దర్శించుకుంటే పంచ మహాపాతకాలు తొలగి,కోరిన కోర్కెలు నెరవేరుతాయన్నది భక్తుల నమ్మకం, విశ్వాసం. భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణాసంస్థ పంచారామ క్షేత్రాలను, అరుణాచలం(గిరి ప్రదక్షణ) క్షేత్రాలను సులభంగా దర్శించుకునే విధంగా స్పెషల్ టూర్ ప్యాకేజ్ ని వివిధ ప్రాంతాల నుంచి ప్రకటించింది. ఈ నేపథ్యం లో మాచర్ల ఆర్టీసీ డిపో కార్తిక మాసంలో భక్తులకు శైవక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పిచ్చయ్య తెలిపారు. అరుణాలేశుని దర్శనార్థం క్షేత్ర సందర్శనకు ఒక్కొక్కరికి రూ.2750 టికెట్ ధరగా నిర్ణయించి సూపర్‌లగ్జరీ బస్సు డిసెంబర్ 24వ తేదీ రాత్రి 7 గంటలకు మాచర్ల బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరన్నట్లు తెలిపారు. 25వ తేదీ శ్రీకాళహస్తి కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శనం,26వ తేదీ అరుణాచలం గిరి ప్రదక్షణ, అరుణాచలేశ్వరుని దర్శనానంతరం సాయంత్రం తిరుగు ప్రయాణమై మాచర్లకు 27వ తేదీ ఉదయం7 గంటలకు చేరుకుంటుందని డిపో మేనేజర్ పుణ్యక్షేత్రాల సందర్శన వివరాలు వెల్లడించారు. అలాగే ఒక్కొక్కరికి టికెట్ చార్జీ రూ.1200(ఎక్స్ ప్రెస్), రూ.1600(సూపర్ లగ్జరీ) టికెట్ ధరలుగా నిర్ణయించి భక్తుల కోరిక మేరకు కార్తిక మాసంలో మాచర్ల డిపో నుండి పవిత్ర సోమవారాలు డిసెంబర్ 3వ,10వ తేదీల్లో పంచారామ క్షేత్రాల సందర్శనార్థం ప్రత్యేక బస్సులు ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు మాచర్ల కు చేరుకునేలా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం భక్తులు 73828 01048,73828 95100,99592 25432 ఫోన్‌నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. శైవక్షేత్రాల సందర్శన చేయు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి కరాలపాటి జానీ ప్రచారం





దాచేపల్లి, మేజర్‌న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థి భత్తుల లక్ష్మారెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కర్లపాటి జానీ గత మూడు రోజులుగా ప్రచారం చేస్తు న్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఓటు వేయాలని, ఇందిరమ్మరాజ్యం తేవాలని, పేద వర్గాల కోసం పాటుపడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కరాలపాటి జానీ ప్రచారం మిర్యాలగూడలో పోటీ చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డిని ఇప్పించాలని మిర్యాలగూడ లోని ప్రతి పళ్ళ కొట్టు ప్రతి షాపు తిరిగి ప్రచారం చేస్తున్నారు.

కొన్నేళ్లుగా బడుగు వర్గాలకు చేయూతనిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి గతంగానే కాకుండా ప్రభుత్వపరంగా అనేక సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతోటే మిర్యాలగూడ శాసనసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న మిత్రులు బిఎల్ఆర్ బ్రదర్స్ బత్తుల లక్ష్మారెడ్డినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మిర్యాలగూడ టౌన్‌లో ప్రచారం చేశారు.







# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పిడుగురాళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం మహాత్మాజ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలో బీసీలు కోరుతున్న బీసీ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు కుందత్తు గురువాచారి, వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు రేపాల శ్రీను, కొక్కెర శ్రీను, శెట్టిపల్లి పూర్ణ పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతిరావు పూలే" చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి

సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలేవర్ధంతిని పురస్కరించుకొని పిడుగురాళ్ల పట్టణంలో ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి కార్యాలయంలో "జ్యోతిరావు పూలే" చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, మాజీ జడ్పీటీసీ కట్టా వెంకటేశ్వరరెడ్డి, నంద్యాల వెంకటేశ్వరరెడ్డి వాసవి అమ్మవారు కల్యాణ మండపం అధ్యక్షులు ఏలూరి సైదరావు, జెడ్ ఆర్ సి సి మెంబెర్ మద్దలి సుబయ్య, వేమవరం ఎంపీటీసీ శానంపూడి శ్రీనివాసరెడ్డి, ముత్యం చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ కొక్కర కొండలు, గోపవరపు హను మంతరావు, దేవుళ్ళ బ్రహ్మం, బీసీ నాయకులు కానాల అప్పారావు, నల్లబోతుల నరసింహ పార్టీ మండల నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నరసరావుపేటలో...

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పల్నాడు రోడ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పూలే 133వ వర్ధంతి కార్యక్రమంలో బిసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మీడియాతో మాట్లాడుతూ భారత దేశపు తొలి సామాజిక ఉద్యమకారులు, సమాజంలో కులవివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు, బలహీన, వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త , మహాత్మా జ్యోతిరావు పూలే అని నాటి సమాజంలో రుగ్మతలను రూపుమాపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగారపు గురుఆంజనేయులు, నియోజవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, పట్టణ అధ్యక్షులు కొల్లిపర బాలాజీ, రొంపిచర్ల మండలం అధ్యక్షులు గాలి సాంబశివరావు, కాకర్ల శ్రీనివాస రావు, దుర్గారావు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి బీసీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని, బీసీల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పూలే గారి ఆలోచనలతో ప్రభావితమైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ కుల వ్యవస్థ మీద అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, బీసీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కన్వీనర్లు, వార్డు ఇన్చార్జులు, సచివాలయం కన్వీనర్లు, వైసిపి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సత్తెనపల్లి రూరల్‌లో ...

బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి, సామాజిక సాధికారత కోసం విశేషంగా కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తాలూకా సెంటర్లో ఉన్న పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు, కలాం చేయూత కార్యక్రమం బాధ్యులు వెలుగురిశరత్ ఆధ్వర్యంలో కె.కోటేశ్వరికి నాలుగు చక్రాల తోపుడు బండిని మంత్రి అంబటి అందించారు. కార్యక్రమంలో మునిసిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్, ఏఎంసి చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, బీసీ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.









### వినుకొండలో...

మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు కొత్తపేట నందుగల ఆయన కార్యాలయము నందు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గంటా కాలేష, మార్కెట్ నన్నేసా, పారేళ్ళ రమేష్, కోటయ్య, వాసు, మస్తాన్ నాయక్, రెడ్డి వెంకట రత్నం, గుడివాడ గురునాధం, జెట్టి తిరుపతి రావు,గాలి నాగేశ్వరరావు, ఎలిశెట్టి నరసింహ రావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

### దాచేపల్లిలో....

బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే 133 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి విచ్చేశారు ఈ సందర్భంగా స్థానిక జ్యోతిరావుపూలేచౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలనాడు బలహీనవర్గాల ఐక్యవేదిక సభ్యులు మాజీ జడ్పిటిసి భూషణం చెన్నయ్య, దాచేపల్లి 14వ వార్డ్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ గద్దల వేదమని, మోమిన్ నాగుల మీరా, ముస్యం వెంకటేశ్వర్లు, నల్లబోతుల కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: సామాజిక ఉద్యమకారుడు, విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా పొన్నూరులో మంగళవారం జి బి సి రోడ్డు లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటిసారిగా విద్యారంగానికి పూల బాటలు వేశారని ఆయన ప్రశంసించారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం స్త్రీ విద్య ప్రాముఖ్యత గుర్తించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన మహనీయులన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి భావితరాలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారు చూపిన బాటలోనే పయనించిన నాడే వారికి మనం అర్పించే ఘన నివాళి అన్నారు. ఆ దిశగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి ఆశయ సాధన కోసం తుది శ్వాస వరకు పాటుపడ్డారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తీసుకుని ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఘనత సీఎం జగన్ కి దక్కుతుందన్నారు. సీఎం జగన్ కి అండదండలుగా ఉండి తిరిగి ముఖ్య మంత్రి స్థానంలో జగన్ను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వ రరావు, వైసీపీ నాయకులు బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, ప్రగడ వీరభద్ర బాలాజీ, గురుబాలు, మూర్తి రాజు ,శ్రీధర్, లతోపాటు మాకాన్ని రమేష్, అంబటి వెంకటేశ్వరరావు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము, షేక్ షర్మిల, గేరా కుమారి ,ఎం అనిలా కుమారి, పెద పూడి సుధాకర్, ఆరే వెంకట్రావు, పలగాని రమేష్, మంద్రు అనిత, మోపర్తి ప్రమీల, సర్పంచ్ జాలాది యానాది రావు, అవ్వారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జేబుదొంగల చేతివాటం ! - కావటి జన్మదిన వేడుకల్లో హల్చల్



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: ప్రముఖ ప్రజాప్రతినిధుల జన్మదిన వేడుకలే లక్ష్యంగా పిక్ పాకెటర్స్ రెచ్చిపోతున్నారా అంటే నిజమేనని పిలుస్తోంది. సంపత్ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుగుతున్నాయి. ఇదే అదునుగా భావించిన కొందరు జేబు దొంగల బ్యాచ్ వారిలో కలిసిపోయారు. పుట్టినరోజు వేడుకలకు వచ్చినట్లుగా నటిస్తూ... కొందరు జేబులు కత్తిరించారు. స్థానికులు గమనించి వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా.... ఒక యువకుడు పారి పోయాడు. మరో యువకుణ్ణి లాలాపేట పోలీసులు పట్టుకొని తమదైన శైలిలో ఆరా తీస్తున్నారు. పట్టుబడిన యువకుడు తాడేపల్లికి చెందిన వాడిగా సమాచారం. సంఘటనపై విచారణ చేపట్టినట్లు లాలాపేట ఎస్సై సుబ్బారావు తెలిపారు.

# పొన్నూరు 6 టీవీ రిపోర్టర్ అనారోగ్యంతో కన్నుమూత





పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు 6 టీవీ రిపోర్టర్ జంగం శ్రీధర్(35) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అస్వస్థతో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించటంతో కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం కన్నుమూశారు . సమాచారం తెలియగానే పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు జంగం శ్రీధర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయంగా ఆయన కుటుంబ సభ్యులకు పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంక్షేమ సంఘం తరపున రూ 10 వేలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టి సురేం ద్రనాథ్, కోశాధికారి మోహిద్దిన్( షాన్), గౌరవ సలహాదారు ఎండి మహమ్మద్ జిలాని, సభ్యులు షేక్ బషీర్, సత్యపాల్, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 6టీవీ రిపోర్టర్ జంగం శ్రీధర్ అకాల మృతికి పొన్నూరు వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వంతు సహాయంగా శ్రీధర్ కుటుంబానికి అందజేసిన 20 వేల రూపాయల ఆర్థిక సహాయంను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లగూర భక్తవత్సల రావు, జిల్లా అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా చేతుల మీదుగా అందజేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు అం డగా ఉండి సహాయ సహకా రాలు అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టు జంగం శ్రీధర్ జోహార్... జోహార్, జంగం శ్రీధర్ అమర్ రహే.. అమర్ రహే.. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని కొంతసేపు మౌనం పాటిం చారు. ఈకార్య క్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్య లు పుల్లగూర భక్తవత్సల రావు, జిల్లా అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా పాల్గొని శ్రీధర్ భౌతిక కాయా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అసోసియేషన్ సభ్యులు. కాగా జిల్లా 6 టీవీ తరుపున ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు జంగం శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతా పం తెలియ జేశారు. రిపోర్టర్ జంగం కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులను భవిష్య త్తులో అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు మండల బీసీ నేత ,మాజీ మార్కెట్ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ,పొన్నూరు టౌను బీసీ సెల్ నాయకులు పి కృష్ణ, మైనార్టీ నేతల ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, పొన్నూరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాజర్, పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ సుల్తాన్, పొన్నూరు మున్సిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాగరాజు, కాంట్రాక్టర్ ఏడుకొండలు,మునిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు రవి,ఆలూరు మౌలాలి గారు షేక్ కరీం భాయ్, షేక్ సంధాని, శ్రీనివాస్ రావు, ఏడుకొండలు, అమర్ గారు వెంకట్రావు,మాజీ కౌన్సిలర్ విజయ బాబు ,పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రారంభమైన జి బి సి రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు పట్టణంలోని జీబిస్ రోడ్డు అభివృద్ధి విస్తరణ పనులు మంగళవారం ఆర్ అండ్ బి జెఈ ఏ. రాంబాబు పర్యవేక్షణలో కొలతలు ప్రారంభించారు. 650 మీటర్ల విస్తీర్ణం తో సిసి డ్రైయిన్లు రోడ్డు ఇరువైపులా కాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు జేఈ తెలిపారు. త్వరలో నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి : ఆర్డీవో




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సమాజంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని నిజమైన ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్డిఓ శ్రీకర్ సూచించారు. గుంటూరు నగర శివారు బుడంపాడు సమీపంలోని సెయింట్ మేరీస్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు 'ఓటరుగా నమోదు – ఓటు హక్కు వినియోగం' సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక బలమైన ఆయుధం అన్నారు. నేటి రోజుల్లో యువత ఎక్కువమంది ఓటుకు దూరంగా ఉంటున్నారని... ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఇది తగదని వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకొని స్వచ్ఛందంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ తహసిల్దార్ నగేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న అక్కినేని ప్రతిభా పురస్కారాలు

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని "అక్కినేని ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం" డిసెంబర్1న (శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు యువకళావాహిని అధ్యక్షులు 'కళావాచస్పతి'లంక లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు."సాంస్కృతిక బంధు" సారిపల్లి కొండలరావు సారధ్యంలో యువకళావాహిని నిర్వహిణలో బృందవంగార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య కళావేదికగా ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.వివిధ రంగాలలో లబ్ధప్రతిష్టులైన ప్రముఖులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని వెల్లడించారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 'వీణా రాగచంద్రిక' బిరుదాంకితులు రామరాజు శ్రీనివాస్ అక్కినేని చిత్రాల వీణానాదం,అక్కినేని జైత్రయాత్ర డాక్యుమెంటరీ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ప్రకటనలో తెలిపిన వారిలో ప్రధానకార్యదర్శి జీ. మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## ఆళ్ల సిఫార్సుతోనే బూదాటికి టీటీడీ బోర్డు మెంబర్ పదవి : నందం అబద్ధయ్య

మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి సాహితా కనస్ట్రక్షన్ ఎండీ బూదాటి లక్ష్మీనారాయణ అత్యంత సన్నితుడని టీడీపీ నాయకుడు నందం అబద్ధయ్య తెలిపారు. బూదాటి లక్ష్మీనారాయణ వైసీపీ ప్రభుత్వం సిఫార్సుతో టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమితుడయ్యారన్నారు. దొంగే దొంగ అన్నట్లు యాక్సి పేపర్ తప్పుడు కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. తమ నేత నారా లోకేష్ పైనా, ఇతర టీడీపీ నేతలపై తప్పు రాతలు రాస్తే సహించేదిలేదన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ప్లాట్లు, విల్లాల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసిన సాహితీ కనస్ట్రక్షన్ కంపెనీ ఎండీ బూదాటి లక్ష్మీనారాయణ ... మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితుడన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్లాట్లు, విల్లాల పేరుతో లక్ష్మీనారాయణ వందల కోట్లు దండుకున్నారన్నారని ధ్వజమెత్తారు. సామాన్యుల నుంచి పెద్దఎత్తున వసూలు చేసిన డబ్బులో ఆర్కేకు వాటా ఉందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కొండలను, గుట్టలను ఆర్కే స్వాహా చేసి వందలాది కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ఆళ్ల అండతోనే టీటీడీ బోర్డు మెంబర్‌గా.. ఆళ్ల రామకృష్ణారెడ్డి అండతోనే లక్ష్మీనారాయణకు టీటీడీ బోర్డు పదవి లభించిందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. లోకేష్ పై యాక్సి పేపర్‌లో తప్పుడు కథనాలు సరికాదు ఇద్దరి మధ్య అక్రమ ఆర్థిక లావాదేవీలు, వాటాల్లో తేడాలు వచ్చాయని, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని నందం అబద్ధయ్య మండిపడ్డారు. నారా లోకేష్ పైనా, టీడీపీ నేతలపైనా వైసీపీ కరపత్రిక యాక్సి పేపర్‌లో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో లక్ష్మీనారాయణ నుంచి టీడీపీ నేతలు గాని, నారా లోకేష్ గాని ఎలాంటి చందాలు, డబ్బులు తీసుకోలేదన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు వైసీపీ నేతలు, యాక్సి పేపర్ కుట్ర పన్నిందన్నారు. లోకేష్ పై ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం టీడీపీదేనన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు, యాక్సి పత్రిక వాస్తవాలు వెల్లడించాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని నందం అబద్ధయ్య హెచ్చరించారు.

## ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

లిమంగళగిరి, మేజర్ న్యూస్ : ఓటు హక్కు పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎలక్ట్రోరోల్ రిజిస్ట్రేషన్ అధికారిణి ఎ. లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి చినకాకాని లోని జంజనం మంగళాద్రి ఐటీఐ కళాశాలో మంగళవారం విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ ఆర్ ఓ లక్ష్మీ కుమారి హాజరై మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేటి పౌరులే రేపటి నవ సమాజ నిర్మాణానికి , అభివృద్ధికి మార్గదర్శకులని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులందరూ కూడా ఓటు విలువను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ డీ టీ దరియావలి, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ బాబు, వీఆర్వో లు టి రామారావు, సామ్రాజ్యంలతో పాటు బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆందోళనకర స్థితిలో ఏపీ ఆర్థిక పరిస్థితి: యనమల రామకృష్ణుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని.. అప్పుల భారం లెక్కలేనంతగా పెరిగిందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం కోరుతూ తాను రాసిన లేఖలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఆ శాఖ కార్యదర్శుల నుంచి ఎలాంటి జవాబు రాలేదన్నారు. వైకాపా ప్రభుత్వం ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని.. దీనికి అదనంగా ప్రభుత్వ గ్యారంటీల పేరుతో రుణాలు తీసుకుంటోందన్నారు. "2018-19 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రభుత్వ గ్యారంటీలు రూ.50 వేల కోట్లలోపు ఉంటే.. గత ఏడాది చివరకు అది రూ.1.50 లక్షల కోట్లు దాటింది. ఈ ప్రభుత్వం 2024లో దిగిపోయే నాటికి అది రూ. 2 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. నిర్దిష్టమైన ప్రాజెక్టుల కోసం మాత్రమే ప్రభుత్వ గ్యారంటీలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపా ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అప్పులు తెచ్చి వాటిని అనుకున్న పనులకు కాకుండా రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం, అప్పులు ఇచ్చిన బ్యాంకులు, కాగ్.. వీటిని నియంత్రించాలి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ గ్యారంటీలు ఇస్తే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది" అని యనమల తెలిపారు.

# సంక్షేమం అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి..కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి అని ఆయన పాలనలో అందరూ చల్లగా ఉన్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు మేడికొండూరు మండలం మందపాడు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు మందపాడు లాంటి చిన్న గ్రామానికి సంక్షేమం కింద 16 కోట్ల రూపాయలు విడుదల చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు లక్షల్లో కాక కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ప్రజల సంక్షేమానికి బాటలు వేశారని చెప్పారు ఇటువంటి కార్యక్రమాలు ఎన్నడు జరగలేదు అన్నారు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేశారని వాటికి పదింతలు ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు విద్యా వైద్యం వ్యవసాయానికి పెద్ద పీట వేసి ఎవరికి ఏది కావాలన్నా అందిస్తున్నారని చెప్పారు విద్యాలయాలను కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్ది విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారని చెప్పారు చంద్రబాబు నాయుడు తన పాలనలో ఒక సెంటు భూమి ఇవ్వలేదని సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శించారు ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం జనసేన నాయకులు వస్తారని వారి మాటలు నమ్మవద్దని సూచించారు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలని సూచించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకే కాకుండా అగ్రవర్ణం లోని పేదలకు కూడా మేలు చేశారని తెలిపారు అందుకే జగన్మోహన్రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే కు నివాళి సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని నివాళులర్పించారు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా ఉంటాయన్నారు కార్యక్రమంలో పలు వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## బాలల లలిత కళాఉత్సవం పురస్కార గ్రహీతల వివరాలను వెలువరించిన డా. మంగాదేవి



మంచి పుస్తకం - సురేష్, భాగ్య | వీణా వాణి | చి. సాధ్య | C. A ప్రసాద్

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: లలిత కళలను ప్రోత్సహించడం కోసం బాల కుటీర్ గత 28 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి స్మృతి దినోత్సవ సందర్భంగా డిసెంబర్ 10వ తేదీన లలితకళా ఉత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. వివిధ లలిత కళల్లో ప్రతిభావంతులైన బాలలకు "ప్రతిభాపల్లవం" పురస్కారాన్ని, బాలసాహితీ సృజనకర్తలకు "మంగాదేవి బాలసాహిత్య పురస్కారాన్ని", సాహిత్య రంగానికి విశేష సేవలందిస్తున్న మహిళలకు "మాలతీ ప్రమదా సాహితీ పురస్కారాన్ని" అందజేసి సత్కరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 2023వ సంవత్సరానికి ఎంపిక చేయబడిన పురస్కార గ్రహీతల వివరాలను సంస్థ వ్యవస్థాపకురాలు డా. మంగాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. "మంచి పుస్తకం" సంస్థ తరపున కొసరాజు సురేష్, శ్రీమతి పోతరాజు భాగ్యలక్ష్మి లు మంగాదేవి బాలసాహిత్య పురస్కారాన్ని, శ్రీమతి దేవనపల్లి వీణా వాణి మాలతీ సాహితీ ప్రమదా పురస్కారాన్ని, చిరంజీవి పోలవరపు సాధ్య ప్రతిభాపల్లవం పురస్కారాన్ని అందుకోనున్నారన్నారు. మంచి పుస్తకం సంస్థ దశాబ్దాలుగా సమాజానికి ఉన్నత స్థాయి పుస్తకాలను అందించేందుకు అవిరళ కృషి జరుపుతూ బాలల్లో మానవీయ విలువలను మేల్కొల్పుతూ, వారిలో ఆశావహ దృక్పథాన్ని, చైతన్య స్ఫూర్తిని నింపుతూ సాహితీ ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. మంగాదేవి బాలసాహిత్య పురస్కారం తో పాటు, 25 వేల రూపాయల నగదు, జ్ఞాపికలతో ఈ సంస్థను బాల కుటీర్ సత్కరించనుంది. ఈ పురస్కారాన్ని ఇంతకు పూర్వం మహీధర నళినీ మోహన్,ఏడిద కామేశ్వరరావు, బుడ్డిగ సుబ్బరాయన్, శ్రీమతి మనోరమ జాఫా, శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి, డాక్టర్ రావూరి భరద్వాజ,వాణ్ద్రేవు చినవీరభద్రుడు మొదలైన ప్రముఖులు స్వీకరించరించినట్లుగా తెలిపారు. ప్రముఖ రచయిత్రి శ్రీమతి మాలతీ చందూర్ ప్రియ స్మృతిలో నెలకొల్పబడిన మాలతీ సాహితీ ప్రమదా పురస్కారాన్ని స్వీకరించబోయే రచయిత్రి శ్రీమతి దేవనపల్లి వీణావాణి తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ గా పనిచేస్తున్నారు. శ్రీమతి వీణావాణి ప్రకృతి ప్రేమికురాలే గాక ఆ ప్రకృతిని పరిరక్షించాలని అనుక్షణం ఆరాటపడే వ్యక్తి. వృక్ష శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన ఈమె 2018 లో "నిక్వణ" 2020లో "శిలాఫలకం" కవితా సంకలనాలను వెలువరించారు. నిక్వణకు ఐదు పురస్కారాలు, శిలాఫలకానికి రెండు పురస్కారాలను పొందారు. అడవి తల్లి ఒడిలో ఒదిగిపోయి, తల్లి అందాలకు పులకించడమే కాక, ఆమె వ్యధాభరిత గాధలను మన హృదయాలను కదిలించేలా చూపుతూ ఆమెతోపాటు పాఠకులనూ అడవిలో ప్రయాణింపచేసేలా ఆమె రూపొందించిన వ్యాస సంపుటి "ధరణీ రుహ" తెలంగాణ సాహిత్య పరిషత్తు పురస్కారాన్ని పొందటంతో పాటు, పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను గుర్తుచేసేలా వేనవేల మంది హృదయాలను తట్టి లేపింది. ఈ పురస్కారంతోపాటు శ్రీమతి వీణా వాణి 25 వేల రూపాయల నగదు, జ్ఞాపికలతో సత్కారాన్ని అందుకొంటారు. ఈ ఏటి ప్రతిభా పల్లవం పురస్కారాన్ని స్వీకరించబోయే చిరంజీవి సాధ్య నాలుగు సంవత్సరాల పసివయసులోనే తన సంగీత ప్రయాణాన్ని ప్రారంభించి, కర్ణాటక గాత్ర సంగీతంతో కొనసాగి, మెల్లగా పాశ్చాత్య సంగీతంలో ప్రవీణయై, జాజ్ సంగీతంలో రాణించి, ప్రజానురంజక కవిత్వాన్ని పంచుతూ అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్న ప్రతిభాశాలి. ఈ పురస్కారం తోపాటు సాధ్యను పదివేల రూపాయల నగదు, జ్ఞాపికలతో బాల కుటీర్ సత్కరించబోతోంది. ప్రతి సంవత్సరం జరిగే లలిత కళా ఉత్సవంలో భాగం గా బాలల జగత్తులో కృషి సల్పే వారిని ఆత్మీయ అతిథిగా గౌరవిస్తుంటుంది బాల కుటీర్! ఈ సంవత్సరం ఆ గౌరవాన్ని తెలుగు గిజుభాయ్, బాలల ప్రేమికుడు సి.ఏ.ప్రసాద్ పొందనున్నారని డాక్టర్ మంగాదేవి తెలియజేశారు.

## సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ తోనే సాధ్యం -ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

మంగళగిరి, మేజర్ న్యూస్ : సంక్షేమ పాలన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్య పడుతుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధి ఆత్మకూరు సచివాలయం -2పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంటి నాయకుడు నభూతో న భవిష్యత్తు అన్నారు. ఆయన లాంటి నాయకుడు లేడు, భవిష్యత్తులో రారు అని కొనియాడారు. జగనన్న కాలనీలు పేరిట ఊర్లకు ఊర్లు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో మంచి పాలన సాగుతుందని,. విపక్షాలన్నీ కలసి ప్రజల మనుసుల్లో ఉన్న నాయకుడిని ఓడించడానికి తయారవుతున్నారని మండిపడ్డారు.. ఆరాధ్య నాయకుడైన జగన్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైయస్సార్ సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి మాట్లాడుతూ... రాష్ట్రంలోని బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీలు గర్వంగా తలెత్తుకునేలా సీఎం జగన్ ఎంతో కృషి చేసారని, అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత వైయస్సార్ సీపీ ప్రభుత్వానిదేన్నారు. జగనన్న నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో 175 సీట్లు ఖచ్చితంగా గెలుచుకోవడం ఖాయమన్నారు. రూరల్ జేసీఎస్ కన్వీనర్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ... గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని, ప్రజా మద్దతుతో రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు2 సెక్రటరీ బాల పరమేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు బొమ్ము శివరామిరెడ్డి, పి రాంబాబు, జి సాంబయ్య, %ఎష్ట్ర% శ్రీను, రవి లతో పాటు పలువురు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## పుల్లగూర సుధీర్‌కు డాక్టరేట్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట పట్టణానికి చెందిన పుల్లగూర సుధీర్‌కు ఆచార్య నాగార్జున యునివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. గుంటూరులోని కళ్లం హరనాథరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ ఏఎన్‌యూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన చేపట్టారు. డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోస్ట్ డేటా మైనింగ్ అప్రోచెస్ ఫర్ మిషన్ లెర్నింగ్ ఇన్ యడ్‌వర్శియల్ సెట్టింగ్స్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులైన పుల్లగూర రాజామాస్టారు, శాంతకుమారి దంపతుల సంతానంలో ఏకైక కుమారుడు సుధీర్ విద్యాభ్యాసం పదో తరగతి వరకు చిలకలూరిపేట పట్టణంలోనే కొనసాగింది. బీటెక్ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల, ఎంటెక్ జేఎన్‌టీయూ కాకినాడ యూనివర్శిటీలో అభ్యసించారు. తాజాగా పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న సుధీర్‌ను పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఇంటి పెరటిలో మొక్కలు పెంచడం ఆరోగ్యకరం

### జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: ఇంటి ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ విధానములో సాగు చేస్తున్న పెరటి తోటలను డీపీఎం కె.అమలకుమారి మంగళవారం పరిశీలించారు,ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇంటి ఆవరణంలో వేసిన పెరటి తోటను జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కలసి మొక్కల పెరుగుదలను పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తమ ఇంటి ఆవరణంలో వేసుకున్న ఆకు కూరలు, కూరగాయలు పండ్లు, పూలు అన్ని మొక్కలు కేవలం ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించి ఘనజీవామృతం, జీవామృతం,దశపరిని కషాయం మొదలైన కషాయాన్ని మాత్రమే ఉపయోగించి అన్ని రకాల మొక్కలు పెంచుకోవడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో కుటుంబానికి సరిపడా ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను పొందవచ్చునని అన్నారు,ఈ విధానంలో ప్రతి ఒక్క కుటుంబంలోని సభ్యులు కూరగాయలు ఆకుకూరలు పండించుకోవడం ద్వారా మార్కెట్ కు వెళ్లవలసిన అవసరం ఉండదు అని , పురుగుమందుల అవశేషాలు లేకుండా ఆరోగ్యకరమైన కూరగాయలు పొందవచ్చునని,ప్రతి ఒక్కరూ పెరటి తోటలు వేసుకోవాలని సూచించారు.

## పొలిటికల్ పార్టీల నాయకులతో సమావేశం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెదకూరపాడు తాసిల్దార్ వారి కార్యాలయం నందు మంగళవారం ఈ ఆర్‌ఓ గారి అధ్యక్షతన నియోజకవర్గం లోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో పొలిటికల్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఈ ఆర్వో డి నాగజ్యోతి , పెదకూరపాడు మండల ఏఈఆర్‌ఓ జియా ఉల్హాక్ ,అమరావతి మండల ఏఈఆర్‌ఓ విజయ శ్రీ గారు, బెల్లంకొండ మండలం ఏ ఈ ఆర్ ఓ క్షమారాణి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త: చదలవాడ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని,ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు అన్నారు, జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా??చదలవాడ మాట్లాడుతూ సంఘ సంస్కర్త ఆలోచన వరుడు సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో ఆయన చేసిన పోరాటాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించారన్నారు.కుల వ్యతిరేక ఉద్యమంలో కూడా ఆయన ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. సామాజిక విప్లవ ఉద్యమ పితామహుడు అయినా పూలే యొక్క గొప్పతనాన్ని మానవత్వాన్ని అణగారిన ప్రజల కోసం ఆయన పోరాడిన ఉద్యమాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని పూలే యొక్క అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడియం కోటి సుబ్బారావు,దాసరి నరసింహ రావు,మడక ప్రసాద్,కొల్లిపాక చంద్రశేఖర్, దమ్మాటి మల్లికార్జున్, కుంచాల బాజి,నాగరాజు,కుంచాల అంకాలు,రాజు, మద్దుకూరి బ్రహ్మయ్య,సత్యనారా యణ,సురేంద్ర, శ్రీనివాసరావు, కాంద్రాతి సాంబయ్య, బాజ్జి,వలి,వెంకటేశ్వ ర్లు,పూర్ణ,బుజ్జి,నాగరాజు,చిన్ని,హరికృష్ణ, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘురాం నగర్ కాలనీలో....



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం లోని రఘురాం నగర్ కాలనీలో నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ప్రజా వేదిక కార్యాలయంలో "శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే" వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్-చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ఆళ్ల అమరేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, బత్తుల నాగేశ్వరరావు, నాయకులు పూజల చిన్న వెంకట కోటయ్య, రాఘవ యాదవ్, కోమటి నేని శ్రీనివాసరావు, జానీ బాబు, బొక్క సంగీతరావు, అంచుల నరసింహారావు, బండారు నాగరాజు, యక్కల సుబ్బారావు, ఎల్ రవి, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా పూలే వర్ధంతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని గడియార స్థంభం సెంటర్ మహాత్మా జ్యోతిరావు పూలే , సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద మంగళ వారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావు పూలే మానవ హక్కుల కోసం పోరాటాలు చేశారన్నారు. బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను, దళితులకు విద్యను బోధించిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలను అందుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరుజిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్,లీలా కిషోర్, కూరపాటి శివశంకర్ , కోట సాంబ, సుభాని, సూర్య, సాయి బుజ్జి,వెంకటస్వామి, జానీ భాష, మస్తాన్, పసుపులేటి సాయి, కరిముల్లా, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, మాబు సుభాని, మహమ్మద్ అలీ, జనసేన పార్టీ వీర మహిళ పెద్దింటి సుమలత తదితరులు వున్నారు.

### పిడుగురాళ్ల జనసేన ఆధ్వర్యంలో .....



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్:మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ దళిత అభ్యున్నతి, మహిళా సాధికారత సాధించేందుకు సామాజిక అసమానతలు రూపొందించేందుకు తన జీవితాంతం పోరాటం చేసిన గొప్ప మహనీయుడన్నారు. యువత ఆయన ఆశయాలను,ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు, మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, బేతంచర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరరావు,షేక్ మదీనా,జానపాడు గ్రామ అధ్యక్షులు పసుపులేటి నరసింహారావు,మండల కార్యదర్శి బేతంచెర్ల నాగేశ్వం రావు,దీకొండ కిరణ్,కంభంపాటి ముక్కంటి,పెడకోలిమి కిరణ్ కుమార్, తోటరామదా సు,సింగంశెట్టి పూర్ణచంద్ర రావు,నాగు, పాల్గొన్నారు.

# తొలి సామాజిక విప్లవ కారుడు మహాత్మా పూలే



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తొలి సామాజిక విప్లవకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మహాత్మా జ్యోతిరావుపూల్ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పాల భాస్కరావు అన్నారు. మంగళవారం గడియారం స్థంభం సెంటర్లో ఏర్పాటు చేసిన పూలే 133వ వర్ధంతి కార్యక్రమంలో భాస్కరావు మాట్లాడారు. తొలుత జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాస్కరావు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని శ్రీ పూలే అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్య దర్శి శ్రీ మారుబోయిన శ్రీనివాసరావు, చిలకలూరిపేట నియోజకవర్గ వైసిపిప్రధాన కార్యదర్శి శ్రీ మారుబోయిన నాగరాజు, రాష్ట్ర సంచార జాతుల సంగం గౌర వాధ్యక్షు రాలు శ్రీ తెప్పలి కాసులు, చిలకలూరిపేట బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీ గుంజి పద్మవతి, పూలే సంఘం కమిటీ సభ్యుడు శ్రీ అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ శ్రీనిడమానూరి హనుమంతరావు, బీసీ నాయకులు శ్రీ దాసరి శ్రీనివాస్ రావు, పోలూరి ఆంజ నేయులు, ఉండవల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర బుడబుక్కల సంఘం నాయకులు దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్ లోని రోగులకు సుపర్నెంట్ డా. లక్ష్మి కుమారి చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



మాచర్ల, మేజర్‌న్యూస్: దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం దళిత బహుజన భీమ్సేన, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త రచయిత సంఘసంస్కర్త మహత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గ్రంథాలయం వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బహుజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్, పశువేమల గ్రామ సర్పంచ్ కర్ర చిన్న రంగయ్య, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు కొరదల జ్యోతి, పేరుపోగు జార్జి, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి పూలే కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం అన్నారావు,పుట్టా నాగేశ్వ రరావు, కలివెల రామయ్య, పినపాటి శ్రీరాములు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి "జ్యోతిరావు పూలే:జీవి



వినుకొండ, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం నాడు పూలే గ 133వ వర్ధంతి ని పురస్కరించుకొని వినుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "మహాత్మ జ్యోతిరావు పూలే" చింత్ర పటానికి కి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడని తెలిపారు.అట్టడుగు వర్గాల ప్రజలకు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని శ్రమించిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల గోవిందరాజులు ,గురవయ్య మాస్టారు, బత్తుల బాలరాజు, పి.వి.సురేష్ బాబు, గడిపుడి విశ్వనాథం, గద్దె వీర మస్తాన్రావు, సుంకర శ్రీనివాసరావు, గోరంట్ల హనుమంతరావు, బొట్ల అంజయ్య, రోడ్డ వీరాంజనేయరెడ్డి పువ్వాడ కృష్ణ,టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కలలు భవిష్యత్ లో నెరవేరేవిధంగా చొరవ చూపాలి



తెనాలి,మేజర్ న్యూస్: విద్యార్థిలు తను నిర్దేశించుకొన్నరంగంలో రాణిస్తేనే దేశ అభివృద్ధి జరుగుతందని మాజీ క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు తెలిపారు. మంగళవారం తెనాలిలో కార్యక్రమాలలో పాల్గొంటూ ఏఎస్ఎన్ ఫార్మశీకళాశాలను సందర్శించారు.విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలసి కష్టపడాలని అన్నారు,ఆయన రాక సందర్భంగా కళాశాల యాజమాన్యం రాయడ్ని ఘనంగా సత్కరించారు, అనంతరం విద్యార్థులతో కలసి క్రికెట్ ఆడి వారిలో మానసిక ఉల్లాసం నింపారు. తొలుత తెనాలి ఆర్టిసి బస్టాండులో సిబ్బందితో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అక్కడ ఓ విలేఖరి రాజకీయాల ప్రవేశం గురించి ప్రస్తావించే ప్రయత్నం చేసినపుడు ఇదమిత్థంగా చెప్పక జిల్లా లోని పరిస్థితులు చూడటానికే ఈ పర్యటన చేస్తున్నన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డిఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: వాహన చోదకులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ట్రాఫిక్ డిఎస్పి బాలసుందర రావు కోరారు. గుంటూరు పరిధి సిమ్స్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు జరిగింది. ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్ లైట్స్, హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. రాంగ్ రూటు ప్రమాదాల గురించి, నో పార్కింగ్ గురించి మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పిచారు. విద్యార్థులు కాలేజీ బస్సులలో ప్రయాణించే టప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ అవగాహన నిమిత్తం ట్రాఫిక్ అవేరెనెస్ వీడియోలు, ఇటీవల జరిగిన ప్రమాదపు వీడియోలు ప్రదర్శించారు. కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ బి. కోటేశ్వర రావు, ఎస్సైలు మౌలా షరీఫ్, జోజి మరియు కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

## గుంటూరు మేయర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినగ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడుకి. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది మంగళవారం జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 ఆధ్వర్యంలో రాష్ట్ర వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శు లు ప్రతినిధి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ వార్డ్ సచివాలయం అసోసి యేషన్ నగర ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ బుల్లియ్య కనుమాల మనోహర్ నాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు గకాంక్షలు శాలువా పుష్ప గుచ్ఛుంతో సత్కరించారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 కి గౌరవ మేయర్ అందిస్తున్న సహాయ సహకారాల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నగర వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు బుల్లియ్య, భరత్ కుమార్, హిదయతుల్ల, దాసు, రాజ్కుమార్ కాజ, మునినాయుక్, అనిల్, ధనలక్ష్మి, బెనాహర్, ప్రకాష్, సాంబశివరావు, జయ, అనూష, ఇతర అన్ని విభాగాల సెక్రెటరీస్ పాల్గొన్నారు

.

## అంకిత భావంతో ప్రజా సేవ చేయడమే బజరంగ్ ధ్యేయం : అంబటి మురళీకృష్ణ



చేబ్రోలు, మేజర్ న్యూస్ : అంకిత భావంతో బజరంగ్ ఫౌండేషన్ ప్రజాసేవను కొనసాగిస్తున్నట్లు వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ, ప్రజా రంజకమైన పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్ఫూర్తితో తాము ప్రజా సేవలో ముందడుగు వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలో బజరంగ్ నేత్ర జ్యోతి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని బజరంగ్ ఫౌండేషన్ అధినేత అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం అక్కడ జరిగిన సభ లో అంబటి మురళీకృష్ణ మాట్లా డుతూ... దేశంలో సంక్షేమ పాలన అందించాల నుకునే అనేక రాజకీయ పార్టీలకు, నేతలకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మార్గదర్శిగా నిలు స్తారని అన్నారు. పేదల ఇంటి ముందుకే సంక్షేమ ఫలాలను తీసుకొనివస్తూ, ఇదంతా ఒక పవిత్రమైన కార్యంగా ఈ ప్రభుత్వం భావిస్తోందని, అదే తరహాలో బజరంగ్ ఫౌండేషన్ సేవలను కూడా పేదల ఇంటి వద్దకు తీసుకువెళుతున్నట్లు తెలి పారు. కంటిచూపును పాక్షికంగా కోల్పోయిన వారికి పూర్తిగా చూపు నశించకుండా, తిరిగి వెలు గును ప్రసాదించే కళ్ళజోళ్ళను వారికి అందిస్తూ, వారికి ప్రేరణగా సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని చూపిస్తే, వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ జగనన్నకు ధన్యవాదాలు చెబుతున్న సన్నివేశాలు అందరిలో ఓ భావోద్వేగాన్ని కలుగజేస్తున్నాయన్నారు. కళ్ళజోళ్ళు తీసుకున్న వారు క్రమం తప్పకుండా తమ జోళ్ళను ధరించినట్లయితే భవిష్యత్తులో తలెత్తే కంటి సమస్యలు చాలావరకు తగ్గిపోతాయని అంబటి మురళీకృష్ణ లబ్ధిదారులకు సూచించారు.

## దుగ్గిరాలలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపుపై ఈఆర్వోకు ఫిర్యాదు



మంగళగిరి మేజర్ న్యూస్: దుగ్గిరాలలో తెలుగు దేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు అక్రమంగా తొలగిస్తున్నారని టీడీపీ నాయకులు మంగళవారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ లక్ష్మికుమారిని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకుడైన బాజీ షాహీద్ మహమ్మద్ సెప్టెంబర్ 17వ తేదీన దుగ్గిరాల గ్రామంలోని 253వ బూత్‌లో ఒకే రోజు టీడీపీకి చెందిన 23 మంది సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి ఫారం-7 దరఖాస్తు చేయగా దానిని బీఎల్‌వో ఆన్‌లైన్ చేయడంపై ఈఆర్వోకు ఫిర్యాదు చేశారు. ఓట్లు తొలగించాలని దరఖాస్తు పెట్టిన బాజీ షాహీద్ మహమ్మద్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ దుర్గిరాల గ్రామంలోని 253వ బూత్‌లో వైసీపీ బీఎల్ఏ ఫారం -7 ద్వారా 23 ఓట్లు తొలగింపునకు నమోదు చేయగా అధికారులు ఎటువంటి విచారణ చేపట్టకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని దీనిపై ఎమ్మార్వో నాగమల్లేశ్వరిని వివరణ కోరగా టెక్నికల్ సమస్యతో ఒకే రోజు 23 ఓట్లు ఎంట్రీ చేయాల్సి వచ్చిందని సమాధానం చెప్పినట్లు తెలిపారు. ఎమ్మార్వో, బీఎల్‌వోలు వైసీపీ నాయకుల ప్రోద్బలంతోనే టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా ఎమ్మార్వో ముస్లీం మైనార్టీ మహిళకు కుల ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వకుండా టీడీపీకి రావాల్సిన ఎంపీపీ పదవిని దూరం చేశారని విమర్శించారు. ప్రతిపక్షాల ఓట్లు తొలగింపుపైనే వైసీపీ నాయకులు పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా సరిచూసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు, అధికారులు కలిసి టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి పన్నాగం పన్నారనిర న్నారు. వైసీపీకి చెందిన బి.ఎల్.ఏ ఫారం 7 పూర్తి చేసి ఇస్తే బీఎల్‌వో కానీ, ఎమ్మార్వో కానీ ఎటు వంటి విచారణ చేపట్టలేదన్నారు. ఓట్లు తొలగిస్తు న్నామని నోటీసులు రావడంతోనే ఈఆర్వోకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. టీడీపీ సాను భూతిపరుల ఓట్ల తొలగింపుకు అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకున్న వైసీపీ ప్రభుత్వం ఈ తతంగం నడిపిస్తున్నట్లు ఆరోపించారు. ఏవరి ఓటు తొలగించిన న్యాయబద్ధంగా పోరాడతామన్నారు. వచ్చే ఎన్నికలలో నారా లోకేష్‌ను అఖండ మేజార్టీతో గెలిపించడానికి కష్టపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యా య సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు, దుగ్గిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు కాక వెంకటేశ్వర కుమార్, నక్కా చిరంజీవి, గద్దె శ్రీనివాస్, లంకా ఫణీ బ్రదర్స్, సురగాని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తూ మహిళలను ఇబ్బందికి గురి చేస్తున్న డ్వాక్రా ఏపిఎం రాజు

పెదకాకాని మేజర్ న్యూస్ : మండలంలో డ్వాక్రా గ్రూపుల అభివృద్ధికి మహిళల సాధికారతకు బాధ్యతగా పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారి డ్వాక్రా ఏపిఎం రాజు ఒక రాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు ఆరోపించారు మండలంలో ఏ పి ఎం గా బాధ్యతలు స్వీకరించి నప్పటి నుండి రాజు వ్యవహార శైలి వివాదాస్పదంగా మారిందని ఆయన పేర్కొన్నారు డ్వాక్రా గ్రూపులు మహిళల పట్ల ఆయన వ్యవహారశైలి కూడా సరిగా లేదని ఆయన తెలిపారు ఇటీవల పొన్నూరు లో జరిగిన రాజకీయ సమావేశానికి తన ఏ పి ఎం పదవిని అడ్డం పెట్టుకొని ఫోన్లో ఆదేశాలిచ్చి విధిగా డ్వాక్రా మహిళలను బస్సు యాత్రకు తీసుకురావాలని బలవంత పెట్టడం జరిగిందని అన్నారు డ్వాక్రా యానిమేటర్లకు ఆదేశాలిచ్చే ఏపిఎం వాయస్ రికార్డింగ్ కాల్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో మహిళలను వారి వ్యక్తిగత ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఎందుకు బస్సులెక్కిస్తున్నారు ఎందుకు ఆదేశాలిస్తున్నారని మండల జర్నలిస్టులు ప్రశ్నించినప్పుడు వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం కూడా మండలంలో వివాదాస్పదమైందని ఆయన అన్నారు ప్రస్తుతం మండల పరిధిలోని యానిమేటర్లను మీటింగ్ పేరిట కార్యాలయం కు పిలిచి మండలంలోని మహిళల కుటుంబాల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం వివాదానికి దారితీస్తుందన్నారు గ్రూపులోని మహిళలకు సంబంధించిన వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు పేర్లు ఆధార్ నెంబర్లు వంటి వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని అందజేయాలని యానిమేటర్లకు ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే ఏ పి ఎం రాజు ఒక రాజకీయ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుందన్నారు విషయం తెలుసుకొని కార్యాలయానికి వెళ్ళి ఏపీఎం రాజును టిడిపి నాయకులు వివరణ కోరగా మీకు చేతనయింది చేసుకోండని జవాబు ఇవ్వటం ఆయన బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు మండలంలో అధికారిగా కాకుండా రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్న ఏ పి ఎం రాజు వ్యవహార శైలిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు మల్లికార్జునరావు తెలిపారు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి ఏపిఎం రాజు పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : నల్లిబోయిన నాగేశ్వరరావు



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: చంద్రబాబునాయుడు ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు నల్లిబోయిన నాగేశ్వరరావు పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరు గ్రామం బీసీ కాలనీలోని ఐదవ బూత్ వద్ద మంగళవారం బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లకు మేనిఫెస్టో కార్డును అందజేశారు.ఈ సందర్భంగా నల్లిబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబుపైనే ఆధారపడి ఉందని, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పఠాన్ కరిముల్లా,మాజీ సైనికుడు నీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం

నూజండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి అన్నీ శాఖల ప్రభుత్వ అధికారులతో కలసి ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్‌సెంటర్, అమూల్ పాలకేంద్రాలను శాసనసభ్యులు బ్రహ్మనాయుడు ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకుని ఇంకా ఏమైనా అందాల్సి ఉన్నాయా అని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గుండ్లకమ్మ ఇసుకకు రంగు వేసి గుళికల మందు అనిచెప్పి దేశవ్యాప్తంగా అమ్మి కోట్లు సంపాదించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయకుండా బాబు గారడి-బాబు షూరిటీ పేరుతో గ్రామాల్లో తిరుగుతూ ప్రజల ఆధార్ కార్డులు, ఫోన్‌నెంబర్లు సేకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఫోన్‌నెంబరు ఆధార్‌కార్డులు సేకరిస్తున్నారని, ఎవరూ ఇవ్వద్దన్నారు.

అలాగే ఓట్లు తొలగించేందుకు పెద్దఎత్తున జీవీ ఆంజనేయులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనకు వచ్చిన గారడీ విద్యలు ప్రదర్శిస్తూ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తున్నారని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ 2014లో రైతు రుణమాఫీ 87వేల కోట్లు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కేవలం 13కోట్లు మాత్రమే చేసి ప్రజలను దగా చేశారని విమర్శించారు. పది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు ఒక్కటంటే ఒక్కటి చెప్పుకోదగ్గ అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు. ఒక్క పని జీవీ ఆంజనేయులు చేస్తే దానిని చూపించాలని ఎమ్మెల్యే బొల్లా కోరారు.





సచివాలయాల ద్వారా నూతన వ్యవస్థను తెచ్చి ప్రజలకు సేవలు అందుబాటులోకి తెచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అని అన్నారు. మహాత్మాగాంధీ, డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ప్రభుత్వాన్ని పేదల పక్షపాతిగా నడుపుతున్నారన్నారు.

గతంలో నూజండ్ల రావాలంటే రైలు వస్తుంటే గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని, తాము అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించడం ద్వారా ఆ కష్టాలు ప్రజలకు తొలగిపోయాయన్నారు. అలాగే డిగ్రీ కాలేజీ వద్దకు వచ్చేసరికి దుర్వాసన వస్తుండేదని, మున్సిపాలిటీ డంపింగ్ యార్డుగా ఆ స్థలాన్ని వినియోగిస్తూ జంతువుల మృతకళేబరాలను అక్కడ పారవేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఆప్రాంతాన్ని శుభ్రం చేసి 15యకరాల్లో స్టేడియం నిర్మించామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఉప్పలపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం, సచివాలయం, హెల్త్‌సెంటర్‌తోపాటు వేబ్రిడ్జి నిర్మించామన్నారు. ప్రతి ఇంటికీ అమ్మఒడి, ఆసరా, చేయూత, ఈ%--%బీసీ నేస్తం, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, వృద్ధాప్య, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు అందుతున్నాయని అన్నారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1,31,000మందికి సచివాలయ ఉద్యోగులను, లక్షా యాబది వేల మంది వాలంటీర్లను నియమించిందన్నారు.

అలాగే కొండపై వేంచేసియున్న శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవాలయాన్ని అందరూ దర్శించుకునే విధంగా ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, దేవాలయ పున: ప్రతిష్ఠ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

రూ.100కోట్లు వ్యయంతో వినుకొండలో 100 పడకల ఆసుపత్రి, దాని పక్కనే బాలికల ఉన్నత పాఠశాల, రైతు బజారు, అర్బన్ హెల్త్‌సెంటర్‌ను నిర్మించామన్నారు. ముస్లిం మైనారిటీలకు గురుకుల పాఠశాల, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.17కోట్లుతో గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కంభంపాడు, కొత్త ఉప్పలపాడు, ములకలూరు, కొత్తకొత్తపాలెం, కొండలరాయునిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్మాణానికి తాను అన్నీ కార్యాలయాలు తిరిగి రూ.90కోట్లు నిధులు మంజూరు చేయించానన్నారు. ఈకార్యక్రమంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కారంపూడి వీరుల ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల పోస్టర్ ను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు %ు% పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం జోనల్ ఇంచార్జి & వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. వీరుల ఉత్సవాలు కారంపూడి వీర్ల గుడి ప్రాంగణంలో 5 రోజుల పాటు అనగా డిసెంబర్ 12 రాచగవు,13 రాయబారం 14 మందపోరు(చాపకూడు)15 కోడిపోరు16 కల్లిపాడు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని కారంపూడి వీరాచార పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల వైసిపి నాయకులు ఉన్నారు.

## రోగగ్రస్థులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ

చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పసుమర్రు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆజిత్, చెన్నం భాస్కర్ రావు, యలగాల నవీన్ లను జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పరామర్శించారు. ఒక్కొక్కరికి 5వేలు రూపాయలు చొప్పున ముగ్గురికి 15వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని చూచించారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కుప్పాల తిరుపతయ్య,యేసు రత్నం, టెంట్ హౌస్ మీరావలి పాల్గొన్నారు.





## అంగన్వాడీ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

వినుకొండ మేజర్ న్యూస్: మండల ఆఫీస్ పక్కన ఉన్న అంగనవాడి కేంద్రం నందు అంగన్వాడీ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ అంగనవాడి వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గన్న ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎం శారమ్మ పేర్కొన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి సుప్రీంకోర్టు మార్గదర్శకమైన ప్రభుత్వం అనుసరించకపోతే డిసెంబర్ 8 నుండి సమ్మెకు సిద్ధమవుతామని తెలియజేస్తున్నాము.

1 ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామీని అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాల పెంచాలి2 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటిని మన రాష్ట్రంలో అమలు చేయాలి3 రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్ లన్నిటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలి అంతవరకు మెయిన్ టీచర్లకు ఇచ్చే అంత వేతనం ఇవ్వాలి మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలి 4 రిటైర్మెంట్ బెనిఫిట్ ను 5 లక్షలకు పెంచాలి ఆఖరి వేతనంలో 30% పెన్షన్ గా ఇవ్వాలి 5 హెల్పర్లు ప్రమోషన్ నిబంధనలు రూపొందించాలి రాజకీయ జోక్యం అరికట్టాలి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలుకి పెంచాలి 6 సర్వీసులో ఉండి చనిపోయిన అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి బీమా అమలు చేయాలి 7 ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పించాలి 8 పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దలు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలి 9 లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి ఎఫ్ ఆర్ సి రద్దు చేయాలి 10 మూడు యాప్‌లను రద్దుచేసి రద్దుచేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞ నారాయణ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్నాడు జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞ నారాయణ మధ్యాహ్న భోజన తనిఖీ చేశారు..ఈ సందర్భంగా భోజన కార్యక్రమం పట్ల సంతృప్తి చెందారు. అనంతరం విద్యార్థులకు వినియోగ దారుల హక్కులపై అవగాహన కల్పించారు. శారద హైస్కూల్ ప్రదానోపాధ్యాయిని, మేరీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మురికిపుడి ప్రసాద్..కార్యదర్శి రవి నాయక్ పాల్గొన్నారు

## శ్రీ నిఖిల డిగ్రీ కళాశాలలో ఓటర్ల నమోదు అవగాహన సదస్సు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్:పట్టణములోని శ్రీ నిఖిల డిగ్రీ కళాశాలలో ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి జి.వసంతబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను దాని యొక్క విలువను వసంతబాబు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు వేయటం భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తహసీల్దార్ జి.సుజాత, డిప్యూటీ తహశీల్దారు యన్.రవికుమార్, శ్రీనిఖిల కళాశాల ప్రిన్సిపాల్, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.





## పలకల పంపిణీ

శావల్యాపురం మేజర్ న్యూస్: వేల్పూరు గ్రామం ఎస్సీ కాలనీ మదిగపల్లే లో అంగనివాడి బడిలో చిన్నారులకు ఆంధ్ర ప్రదేశ్ చర్మ కారసేవసంగంఅధ్వర్యంలో మువ్వ సునీత అర్దిక సహాయంతో 15మంది చిన్నారులకు పలకలు, బలపాలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వినుకొండ నియోజక అధ్యక్షులు జంజు యోహాను మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయం, అన్నారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా అధ్యక్షులు మల్లా పరపు రవికుమార్ మాట్లాడుతూ చిన్నారులకు ఆటలు, పాటలు, సదు వు, నీర్పుసున్న, టీచర్ కి,అయకి, అభినందనలు, చర్మ కారులు, చెప్పులు కుట్టే వారి అధ్యక్షులు కాకాని వెంకటేశ్వర లు, వినుకొండ ఉపాధ్యక్షులు అమృతపూడి కోటేశ్వరరావు, యాకోబు, అంగన్వాడీ టీచర్ దొప్పలపుడి ఈశ్వరమ్మ, అయా వేల్పుల సుగుణమ్మ పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిగా రామ్మోహన్ బదిలీ



వినుకొండ మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి గారైనటువంటి యు.రామ్మోహన్ పదోన్నతి పై సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ కాగా వారికి స్థానిక కోర్టు నందు న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడమైనది. వీడ్కోలు సభలో న్యాయమూర్తి ని సతీసమేతముగా మరియు నరసరావుపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి టీ.ప్రవళికని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన ఘనంగా న్యాయవాద సంఘ సభ్యులు అందరూ పూల మాలలు శాలువలతో సత్కరించారు. సభలో పలువురు న్యాయవాదులు న్యాయమూర్తి అందించినటువంటి సేవలు గురించి కొనియాడారు. ఇందులో సీనియర్ న్యాయవాదులు, అనఘా గోపాలకృష్ణ మూర్తి, చింతలచెరువు వెంక రెడ్డి, ఎమ్.ఎన్.ప్రసాదు, పి సైదారావు, ఎలవర్తి శ్రీనివాసరావు, కర్నాటిచెన్నకేశవరెడ్డి, గంధం వెంకటేశ్వర్లు, ఎలీషా బాబు, షేక్ సిద్దయ్య ,మీసాల శ్రీనివాసరావు, గరికపాటి సురేష్, కే భాను తేజయనమదల శ్రీనివాసరావు, గంధం హరిప్రసాదరావు, శేఖర్‌బాబు, గాలి నాగరాజు, మహేశ్వర్ రెడ్డి నేలపట్ల అశోక్ బాబు,ఇంకా పలువురు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు రెడ్డి నాగ పద్మ,ఆరే సామ్రాజ్యం, బార్ అసోసియేషన్ కార్యవర్గం కే.హనుమంతరావు, మారెళ్ళ సీతారామాంజనేయులు, రమణారెడ్డి, కాకాని నాగేశ్వరరావు, న్యాయవాద గుమస్తాలు మరియు న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్ష అట్టలు, నోటు పుస్తకాల అందజేత



వినుకొండ మేజర్‌న్యూస్: స్థానిక 15వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష అట్టలు, నోటు పుస్తకాలు, పెన్నులు, తదితర వస్తువులను అందజేశారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అప్పరాజు రామలింగేశ్వరరావు, వై వి సుబ్బయ్య శర్మ, పి నారాయణ రావు, బి.పి.ఎస్. సుందర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు పూలే





పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్: సిపిఎం హాల్లో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ సిపిఐ,సిపిఎం నాయకులు జే కృష్ణ నాయక్,టి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు. భారత బచావో జిల్లా కార్యదర్శి షేక్ సర్దార్, భారత బచావో సీనియర్ నాయకులు నల్లబోతు రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు,సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, సంపతి వెంకటకృష్ణ,షేక్ హుస్సేన్, యడవల్లి శ్రీనివాసరావు, సిపిఐ మహిళా సంఘం నాయకులు పి సుజాత, బి కవిత, డి భూలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**చిలకలూరిపేటలో...**

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాళులర్పించారు. ఆయనతో పాటు గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ వున్నారు. తొలుత వీరిరువురు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



**చిలకలూరిపేటలో...**

పట్టణంలోని కృష్ణమహల్ సెంటర్లో బీసీ.నాయకులు రిటైర్డ్ ఎక్సైజ్ సి.ఐ. గోరంట్ల నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశ తొలి సామాజిక విప్లవ కారుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సహ ధర్మ చారిని సావిత్రి బాయి పూలేతో కలిసి పాఠశాలలు ఏర్పాటు చేసి స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడు పూలే అన్నారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల నారాయణతో పాటు జంగాలపల్లి రవి, అడపా రవి, చుక్కా విన్సెంట్ పాల్, అంబటి బాల స్వామి, స్థానికులు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉంటున్న ఓట్ల తొలగింపు నోటీసులు ఏమిటి

**-ఓటమి భయంతో టిడిపి ఓట్లను టార్గెట్ చేసిన వైసీపీ**
**-ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తాం**
**-పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు**



వినుకొండ మేజర్ న్యూస్:స్థానికంగా ఉంటున్న వారి ఓట్లను తొలగించేందుకు అధికారులు నోటీసులు ఇవ్వడం పై పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి సానుభూతిపరుల తొలగించేందుకు టార్గెట్ చేసి వైసిపి వ్యవహరిస్తున్న ద్వంద వైఖరి పై జీవి ధ్వజమెత్తారు. మంగళవారం శావల్యాపురం తాసిల్దార్ ను కలిసి అర్హుల ఓట్ల తొలగింపు పై నిలదీశారు. ఏళ్ల తరబడి గ్రామాల్లో నివాసముంటున్న టిడిపి సానుభూతి పరులు, అభిమానుల ఓట్లను తొలగించేందుకు వైసీపీ ఓట్ల తొలగింపు కుట్ర చేస్తుందని వివరించారు. మండలంలోని కొత్తలూరు గ్రామంలో సుమారు 20 మంది టిడిపి సానుభూతిపరులకు మీ ఓటు ఎందుకు తొలగించకూడదో చెప్పండి అంటూ నోటీసులు ఇవ్వడాన్ని ఆయన గట్టిగా ప్రశ్నించారు. మండలంలోనీ అనేక గ్రామాల్లో వందల సంఖ్యలో ఇలా ఓట్ల తొలగింపుకు నోటీసులు పంపించారని స్థానికంగా ఉంటూ అర్హత కలిగిన ఒక్క ఓటు తొలగించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానికంగానే ఉంటున్నామని అయినా ఉండడం లేదంటూ ఓటు హక్కు పై వివరణ ఇవ్వాలంటూ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఓటమి భయంతో వైసిపి నాయకులు గ్రామాల్లో టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు వాలంటీర్లు అడ్డం పెట్టుకొని వైసీపీ ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దొంగఓట్ల నమోదు వెనుక ప్రభుత్వ పాత్ర, ప్రమేయం ఉన్నాయి.దొంగ ఓట్ల బాగోతంలో కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ మొత్తం జగన్మోహన్ రెడ్డిదే అని,వాలంటీర్ల ద్వారా సేకరించిన పౌరుల వ్యక్తిగత సమాచారం ఐప్యాక్ సంస్థకు చేరింది.ఐ ప్యాక్ ద్వారా జగన్ సర్కార్ నేరుగా ఓటర్ల జాబితాను తప్పులతో నింపుతూ, దొంగఓట్లతో మరలా అధికారంలోకి రావాలని చూస్తోంది అన్నారు. అధికారులు బెదిరించి భయభ్రాంతులను గురి చేస్తూ వాలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లను తొలగించడం అలాగే దొంగ ఓట్లను చేర్చడం వినుకొండ లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తం పరిపాటిగా మారిందన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం, వాలంటీర్ వ్యవస్థ ఐప్యాక్ సిబ్బంది చెప్పినట్టు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా మూడునెలలే ఉన్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే యుద్ధప్రాతిపదికన దొంగఓట్ల తొలగించలని అన్నారు. అర్హతన ఓట్లను ఇవ్వాలని ఫారం 7ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో జరగాలన్నారు. అలాగే వాలంటీర్లు గ్రామ సచివాలయ వ్యవస్థలను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలన్నారు. జగన్‌ను మరలా ఎందుకు ఎన్నుకోవాలనే కార్యక్రమంలో వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొనకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలనీ, తక్షణమే ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల్ని ఎన్నికల విధుల్లో నియమించాలి.రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల వివరాలతో ఏపీ ఎన్నికల కమిషన్ తక్షణమే అధికారికంగా వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అర్హుల ఓట్లు తొలగించిన, దొంగ ఓట్లు చేర్చిన బిఎల్వోలు, ఎన్నికల అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, అలాగే కే టిడిపి నాయకులు గడిపుడి విశ్వనాథం,మాజీ ఎంపీపీ యారమాసు కోటేశ్వరరావు, గద్దె వీర మస్తాన్రావు గోరంట్ల హనుమంతరావు, దొడ్డ ఏడుకొండలు, చింతా గంగయ్య,గోనుగుంట ధనుంజయరావు పాలడుగు సత్యనారాయణ చెరుకూరి వెంకటేశ్వర్లు మందలపు వెంకట్ నారాయణ పాల్గొన్నారు ఇంకా పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

వినుకొండ మేజర్ న్యూస్: “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ “ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆదివారం 20వ వార్డులో ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంచారు. కార్యక్రమానికి యూనిట్ ఇన్చార్జి యువనాయకుడు ఎస్.కెజానీ, హాజరై స్థానికులతో మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రజల మెచ్చే నాయకుడు, ప్రజలు కోరుకునే ప్రభుత్వం త్వరలో రాబోతుందని అన్నారు. తిరిగి ప్రజలు చంద్రన్న పాలనను కోరుకుంటున్నారని అన్నారు. మరొక్క అవకాశం అంటూ మాయమాటలు చెప్పేందుకు వస్తున్నారని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వారి



మాటలను నమ్మొద్దని అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలని ఏ విధంగా కష్టాలపాలు చేశారో ప్రజలు గుర్తించాలన్నారు. ఏపీ మరో శ్రీలంక కాకుండా ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పూరి చౌడమ్మ, 20వ వార్డు పార్టీ అధ్యక్షులు ముప్పూరి రాములు, బూత్ కన్వీనర్ బొంకూరి కోటేశ్వరరావు, మహిళా నాయకులు తుమ్మ వెంకట కోటమ్మ, వడ్లమూడి లచ్చమ్మ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి



ఈపూరు మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు అబ్బురి పేరయ్య(98) మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. గుండెపల్లి కి చెందిన పేరయ్య కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి క్రమశిక్షణ గల నాయకుడిగా పేరు పొందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, కుమారుడు ఏడుకొండలు తెలిపారు.పేరయ్య మృతికి సర్పంచ్ కాసరగడ్డ మల్లికార్జునరావు,అంగుళూరు సొసైటీ మాజీ చైర్మన్ అబ్బురి శ్రీనివాసరావు,మాదాల రమాదేవి, పోతురాజు తదితరులు సంతాపం తెలియజేశారు.